ఆకాశవాణిహైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.21. 06.2025 సమయం.13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచం ప్రస్తుతం ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని, ఈ పరిస్థితులలో యోగా శాంతి మార్గం చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.
3. విద్యుత్ ఉద్యోగులకు 1.944 శాతం కరువు భత్యం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.
4. రాష్ట్ర SC, ST మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం 5 కోట్ల రూపాయిలు మంజూరు చేశారు.

-----------------------------------

**PM YOGA DAY**

ప్రపంచం ప్రస్తుతం ఏదో ఒక ఒత్తిడిని ఎదుర్కొంటున్నదని, ఇటువంటి పరిస్థితులలో యోగా మనకు శాంతి మార్గం చూపుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉదయం, విశాఖపట్నంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి పాల్గొని ప్రసంగించారు. వ్యక్తిగత క్రమశిక్షణకు యోగా అద్భుత సాధనమని ప్రధానమంత్రి చెప్పారు. 175 దేశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం సామాన్య విషయం కాదని, ఇది మన దేశంతోనే సాధ్యమైందని ప్రధానమంత్రి చెప్పారు. వన్ ఎర్త్ వన్ హెల్త్ నినాదంతో ఈ ఏడాది యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్న విషయాన్ని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు.

**(PM BYTE)**

విశాఖ పట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది పాల్గొన్నారు. పలువురు కేంద్ర మంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు సహా 11 వేల 9 మంది నేవీ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

**NSD**

-----------------------------

**YOGA DAY-STATE GOVT**

రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు రాష్ట్రంలో అనేక చోట్ల యోగ కార్యక్రమాలు నిర్వహించాయి. యోగ సాధకులు, క్రీడాకారులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్ర రాజధాని హైదారాబాద్ సహా 32 జిల్లాల్లో ఆయుష్ విభాగం యోగ డే వేడుకలను నిర్వహించింది.

ఆయుష్ విభాగం పలు శాఖల సమన్వయంతో హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా ఈ కార్యక్రమంలో పాల్గొని, యోగా సాధకులతో పాటూ యోగా ప్రోటోకాల్ ను ఆచరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం యోగాంధ్ర కార్యక్రమం నుంచి ఇచ్చిన సందేశాన్ని స్టేడియంలో వర్చ్యువల్ గా సందర్శించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ… ఐక్యరాజ్య సమితి గుర్తింపుతో, ప్రపంచ సమైక్యతకు, ఆరోగ్యానికీ, అంతర్గత మార్పుకు యోగా డే ప్రతీకగా మారిందన్నారు. పగలు సుదీర్ఘంగా ఉండటంతో వైశ్విక, ఆధ్యాత్మిక శక్తి ప్రజ్వలంగా ఉండే రోజు యోగా దినోత్సవం జరుపుకోవటం కాలాతీత భారతీయ జ్ఞానానికి ఇదొక నివాళి అని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని గవర్నర్ సూచించారు.

ఈ సందర్భంగా, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ.... రాష్ట్రంలో యోగాను ప్రోత్సహించేందుకు 630 మంది యోగా గురువులను నియమించినట్లు, మరో 264 మంది యోగా గురువుల నియామక ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. హెల్త్ సబ్ సెంటర్లలో రోజు ఉదయం యోగా క్లాసులు నిర్వహిస్తున్నామని, గతేడాది కాలంలో కొత్తగా 5 లక్షల మందికి యోగా నేర్పించినట్లు చెప్పారు. రాష్ట్రంలో నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో పీజీ కోర్సును అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు.

**(Soundbyte- దామోదర రాజనరసింహ)**

రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సహా పలువురు ప్రముఖులు ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**MSL**

------------------------

**YOGA ROUD UP**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సంజీవయ్య పార్క్ జరిగిన యోగా కార్యక్రమాల్లో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. హుసేన్ సాగర్ జరిగిన యోగా విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

చిన్న, పెద్ద అనే తేడా లేకుండా రోజు యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ లోని అంబేద్కర్ భవన్ బ్యాక్ గ్రౌండ్ లో యోగా వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

నిరంతరం యోగ సాధన చేయడం ద్వారా మానసిక, శారీరక అనారోగ్యాన్ని దూరం చేయవచ్చని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన యోగ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

యోగా సాధన మన దేశంలో పూర్వీకుల నుంచి ప్రారంభమైందని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దీనికి అంతర్జాతీయ గుర్తింపు మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్ నగర్లో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు.

అనుభవజ్ఞులైన యోగా గురువుల సూచనలతో గర్భిణులు సైతం సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చు అని జగిత్యాలకు చెందిన యోగా గురువు లావణ్య చెప్పారు. మా ఆకాశవాణి ప్రతినిధి మహదేవ్ తో మాట్లాడుతూ...

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఈ రోజు ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. యాదాద్రి జిల్లాలోని ప్రధాన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో యోగ కార్యక్రమాలు జరిగాయి.

యోగ ఒక అద్భుతమైన ప్రక్రియ అని, భారతావని ప్రపంచానికి అందించిన ఆరోగ్య ఫలమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో నిర్వహించిన యోగా దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.

యోగ సాధన దినచర్యలో బాగామవ్వాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అన్నారు. వనపర్తిలోని గిరిజన గురుకుల పాఠాశాల ఆవరణంలో యోగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో వివిధ ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థలు కాలనీల సంఘాల ఆధ్వర్యంలో సామూహికంగా నిర్వహించిన యోగా కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రతి నిత్యం యోగా సాధన చేస్తే విధి నిర్వహణలో ఎదురయ్యే పని ఒత్తిళ్ళను అధిగమించవచ్చని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో యోగా డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భారత్ ప్రపంచానికి ఇచ్చిన విలువైన కానుక యోగా అని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి రాచర్ల లక్ష్మీనారాయణతో మాట్లాడుతూ...

**(BYTE-SIRICILLA SP)**

యువత పెడదారులు పట్టకుండా ఉండాలంటే యోగపై దృష్టి పెట్టాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ అన్నారు. మంచిర్యాల కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మెడికల్ కాలేజీలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, సామూహిక యోగాసనాలు వేశారు. భద్రాచలం ఐటీడీఏ ఆవరణలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పిఓ రాహుల్ యోగాసనాలు వేసి.. యోగా ప్రాముఖ్యతను వివరించారు.

యోగాసనాలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి దోహదం చేస్తాయని మహబుబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లేనిన్ వత్సల్ టోప్పో అన్నారు. ఈ సందర్భంగా మా ఆయన మా ఆకాశవాణి ప్రతినిధి సోమా పురుషోత్తంతో మాట్లాడూతూ...

నిర్మల్, సిరిసిల్లా, నల్లగొండ, ఆసిఫాబాద్, వరంగల్, సిద్దిపేట్ సహా పలు జిల్లాల్లో జరిగిన ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన యోగా డే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

**ALL PTCs/ నిర్మల్, సిరిసిల్లా, నల్లగొండ, ఆసిఫాబాద్, వరంగల్, సిద్దిపేట్, మహబుబాబాద్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, జగిత్యాల, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, వికారాబాద్, హైదరాబాద్, పెద్దప్లలి, ఆధిలాబాద్, మెదక్, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం**

------------------------

**LIC-Yoga:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (LIC) హైదరాబాద్ జోనల్ ట్రెనింగ్ సెంటర్ వద్ద యోగా కార్యక్రమాం జరిగింది. రీజినల్ మేనేజర్ శరవణ రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సు కోసం యోగా వల్ల లభించే ప్రయోజనాలపై అవగాహన పెరగాలని అన్నారు. రీజినల్ మేనేజర్ కుమార వైద్యలింగం మాట్లాడుతూ, ప్రకృతితో సామరస్యంగా జీవించడానికి యోగా దోహదం చేస్తుందన్నారు..

**PN**

----------------------

**PADI KAUSHIK**

ఒక క్వారీ యజమానిని డబ్బులు కోసం బెదిరించారనే ఆరోపణలపై బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హన్మకొండ లోని సుబేదారి పోలీసులు ఈ రోజు అరెస్టు చేశారు. కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కౌశిక్ రెడ్డిని వేధిస్తున్నారని, ప్రభుత్వ వైఖరిని మాజీ మంత్రులు, తారక రామారావు, హరీశ్ రావు ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. కాగా, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పోలీస్ స్టేషన్ లో కౌశిక్ రెడ్డిన కలిసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**పీటీసీ, వరంగల్, డెస్క్**

----------------------

**విద్యుత్: BHATTI**

విద్యుత్ రంగంలో భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. హైదరాబాద్ లోని ప్రజాభవన్లో విద్యుత్ ఉద్యోగులకు ఈ రోజు ఉప ముఖ్యమంత్రి DA ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగులు, పెన్షనర్లకు పెంచిన 1.944 శాతం DA జనవరి నుంచి అమలవుతుందని చెప్పారు. దీనివల్ల 71 వేలమంది పైగా ఉద్యోగులకు, పింఛనుదారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పెంచిన DA వల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా 11 కోట్ల రూపాయిలకు పైగా భారం పడుతుందన్నారు. 2029-30 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

**MSL**

------------------

**MINISTER ADLURI**

రాష్ట్ర SC, ST మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా తర్వాత అడ్లూరి లక్షణ్ కుమార్ ఈ ఉదయం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం

ఆయన 5 కోట్ల రూపాయిలు మంజూరు చేశారు. దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలూ, సహాయ యూనిట్ల ఏర్పాటుకు రివాల్వింగ్ ఫండ్ కోసం మరో 3 కోట్ల 55 లక్షల రూపాయిలను మంజూరు చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టాక మంత్రి మొదటి రెండు ఫైళ్ళపై సంతకాలు చేశారు.

**MSL**

-------------------------

**దారుల్ షిఫా**

హైదరాబాద్లోని ప్రభుత్వ బాలుర అందుల పాఠశాల- దారుల్ షిఫా లో 1 నుండి10 వ తరగతులకు ఇంగ్లీష్ ,తెలుగు ,ఉర్దూ మాధ్యమంలో అడ్మిషన్లు ప్రారంభం అయినట్లు ప్రధానోపాధ్యాయులు సద్గుణ రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అడ్మిషన్లు కోసం 9247853316 నెంబర్ లో సంప్రదించాలని ఆయన సూచించారు.

**Desk**

------------------------

**BANDI SANJAY-Phone tapping**

ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరీంనగర్ లో ఈ రోజు ఉదయం విలేకరులతో మాట్లాడుతూ... ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్ రావు, రాధా కిషన్ రావు చాలామందిని వేధించారని పేర్కొన్నారు. రాధాకిషన్ రావు తన స్టేట్ మెంట్ లో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పేరు చెప్పారని, అయినా ఆయనను ఎందుకు విచారించడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని బండి సంజయ్ విమర్శించారు.

**పీటీసీ, కరీంనగర్**

------------------------

**WEATHER UPDATE**

నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో పలు చోట్ల రాబోయే 24 గంటల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కొన్ని రోజులుగా నైరుతి రుతు పవనాలు మందగించాయి. ఇప్పుడు బంగాళాఖాతంలోని ఆవర్తన ప్రభావంతో రాష్ట్రంలో పశ్చిమ, నైరుతి దిశల నుంచి గాలులు వీస్తున్నాయని, దీంతో నిన్న అక్కడక్కడ ఉరుములు మెరుపులతో తేలికపాటి వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**PN**

------------------------

**క్యాజవల్స్ నియామక ప్రకటన.**

హైదరాబాద్ కేంద్రం ప్రాంతీయ వార్తా విభాగంలో తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ న్యూస్ ఎడిటర్లు, తెలుగు, ఉర్దూ న్యూస్ రీడర్లు, బ్రాడ్ కాస్ట్ అసిస్టెంట్ల తాత్కాలిక ప్రాతిపదికపై భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వాని స్తోంది. అభ్యర్థులు 21–50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి. ఆసక్తి కల వారు స్వయం ధ్రువీకరణ సర్టిఫికేట్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో దరఖాస్తును ఆకాశవాణి, సైఫాబాద్, హైదరాబాద్ 500004 చిరునామాకు పంపాలి. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు చేరేందుకు తుది గడువు వచ్చే నెల 4వ తేది. ఎంపికైన అభ్యర్థులు నెలకు గరిష్ఠంగా ఆరు రోజులు పనిచేయవలసి ఉంటుంది. www.newsonair. gov.in/vacancies వెబ్‌సైట్ లో మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

**డెస్క్**

------------------------